

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సబిత

## చట్టాలపై అవగాహన ఉండాలి

- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి సబిత

నాగర్‌కర్నూల్, మే 25 : ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి సబిత అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ ము న్సిపల్ పరిధిలోని ఎండబెట్లలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజలు, కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వీధి వ్యాపారులు, ప్లాట్‌ఫారం కార్మికులు, గృహ కార్మికులు, వ్యవసాయ కార్మికులతోపాటు అసంఘటిత కార్మికులు ఈశ్రమ్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మహిళల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా వివిధ చట్టాలను వివరించారు. కార్యక్రమంలో న్యా యవాదులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీఎమ్మెల్యే



వాల్యానాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, మే 25 : మండలంలోని చెదురుపల్లి పంచాయతీ బొల్లిగుట్టతండాకు చెందిన చెదురుపల్లి మాజీసర్పంచ్ వాల్యానాయక్ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బొల్లిగుట్టతండాలో వాల్యానాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి, భాస్కర్‌రావు, హన్మంతునాయక్, కొండల్ యాదవ్, శ్రీను, ఎంజ్యానాయక్, పోలెఅశోక్ బీఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## త్వరలో పెద్దలకు బీసీజీ టీకా

- ఇంటింటి సర్వేతో గుర్తింపు
- డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

నాగర్‌కర్నూల్, మే 25: ఇంటిలోని పెద్దలకు బీసీజీ (బాసిల్లస్ కాల్మెట్ గురిన్) టీకా కార్యక్రమాన్ని త్వరలో చే పట్టనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పెద్దలకు టీబీ వ్యాక్సినేషన్ కార్యక్ర మం నిర్వహణపై జిల్లాలోని అన్ని ప్రాథమి క ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షణాధికారులు, ఆశ నోడల్ పర్సన్లు, టీబీ నోడల్ పర్సన్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని డీ ఎంహెచ్‌వో ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని పెద్దలకు బీసీజీ వ్యాక్సినేషన్‌కు కా ర్యాచరణ కొనసాగుతుందని, ఇప్పటికే వి విధ స్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. హెచ్‌ఐవీ బాధితులు, అవయవమార్పిడి చేసుకున్న వారు, గర్భిణులు, బాలింతలు, ఇతర వ్యాక్సిన్ల రియాక్షన్లు ఉన్న వారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు టీకా తీసుకోవడానికి ఇష్టపడని వారి కి ఇవ్వమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాఉపవైద్యాధికారి వెంకటదాసు, భీం నాయక్, ప్రోగ్రాం అధికారులు రవికుమార్‌నాయక్, డాక్టర్లు కృష్ణమోహన్, లక్ష్మణ్, సాయినాథ్‌రెడ్డి, రాజశేఖర్, ప్రదీప్, రేణయ్య నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై మహేందర్

వంగూరు, మే 25 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహేందర్ కోరారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఎస్సై మహేందర్ సైబర్‌నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముఖ్యంగా సెల్‌ఫోన్‌లో తెలియని వ్యక్తులు ఏ సమాచారం అడిగినా ఇవ్వొద్దన్నారు. అందులో వచ్చే కొత్తయాప్‌లను ఓపెన్ చేయకపోవడం చాలా మంచిదన్నారు. ఆధార్‌నెంబర్, ఏటీఎం పిన్ కావాలని సెల్‌ఫోన్‌లో సైబర్‌నేరగాళ్లు అడుగుతారని, వారికి సమాచారం ఇస్తే మీ ఖాతాలోని డబ్బులు మాయమవుతాయన్నారు. అందుకోసం వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు



చారకొండలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై రాజశేఖర్

- ఎస్సై రాజశేఖర్

చారకొండ, మే 25 : ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దని ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలో పరిమితిని మించి ఎక్కువ మంది ప్రయాణికులను తీసుకెళ్లడంతో అధికంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉండాలని చెప్పారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలుంటాయన్నారు. తనిఖీలో ఎస్సై వెంట పీసీలు భాస్కరాచారి, మల్లేశ్ ఉన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

- అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి
- జెడ్పీ సమావేశంలో చైర్‌పర్సన్ శాంతికుమారి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి,

నాగర్‌కర్నూల్, మే 25: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించడంతో పాటు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమం, విద్య, వ్యవసాయం, విద్యుత్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఎజెండాలో చేర్చిన అంశాలపై చర్చించారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి మాట్లాడారు. పలువురు జెడ్పీటీసీలు తమ మండలాల్లో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రశ్నించగా, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు వివరించారు. ఇందులోని ప్రధాన అంశాలపై చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికారులు కలిసికట్టుగా సాగాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పరచాలని సూచించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో నాణ్యమైన 24 గంటల విద్యుత్ నిరంతరంగా అందేలా ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు చేపట్టాని, అచ్చంపేట పట్టణంలోని వివిధ శాఖల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చే ప్రస్తుత ఏజెన్సీని తొలగించి స్థానిక పౌరులకు ఉద్యోగాలు అందేటట్లు చూడాలని సూచించారు. ఫారెస్టు అధికారులు అడవే ఆధారంగా జీవించే స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలన్నారు. రైతుల నుంచి 100 శాతం వరి కొనుగోలు జరగాలన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపైనే ఉంటుందన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారులకు సూచించారు. జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. రైతులకు జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రస్తుతం ఈదురు గాలుల వల్ల కరెంటు తీగలపై చెట్లు పడకుండా ముందుగానే తొలగించాలన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మాట్లాడుతూ స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు జిల్లా పరిషత్ కార్యాలయానికి సొంత భవనం లేదని దాని కోసం ఏకవాఖ్య తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు. వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పారిశుధ్య పనులను చేపట్టి రోగాలు వ్యాపించకుండా అవసరమైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జెడ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే జైలుకే..



బిజినేపల్లిలో స్టాక్ రిజిస్టార్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

- జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్

నాగర్‌కర్నూల్, మే 25: నకిలీ విత్తనాలు ఫర్టిలైజర్ దుకాణాల్లో విక్రయిస్తే జైలుకు పంపుతామని జిల్లా వ్యవసాయాధికారి ప్రకటనలో హెచ్చరించారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈనెల 31వ తేదీ వరకు గ్రామాల్లో వ్యవసాయ శాఖాధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్‌ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. రసీదు తీసుకొని విత్త న కంపెనీ, లాట్‌నెంబర్, గడువు తేదీ, డీలర్ సంత కం వంటి వివరాలను విధిగా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. లూజువిత్తనాలు, పగిలిన ప్యా కెట్లు, డబ్బాలవిత్తనాలు కొనుగోలు చేయకూడదన్నారు. విత్తనప్యాకెట్, సంచి, డబ్బాలపై సీల్ ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని ప్యాకెట్లపై జీఈపీఏసీ అప్రూవల్‌నెంబర్, తేదీ తదితర సమాచారంతో మనప్రాంతంలోని సాగుకు అనువైనదో కాదో సరి చూసుకోవాలన్నారు.

**వంగూరులో..**

వంగూరు, మే 25 : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించరాదని ఏవో తనూజ, ఎస్సై మహేందర్‌లు హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఆగ్రోస్ దుకాణంలో శనివారం ఏవో తనూజ, ఎస్సై మహేందర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి కల్తీ విత్తనాలు లేవని నిర్ధారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తే వారి లైసెన్స్ రద్దు చేయడంతో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్ పాల్గొన్నారు.

**విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి**

వెల్దండ, మే 25 : విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి మంజుల అన్నారు. శనివారం మం డలంలోని అన్నిగ్రామాల్లో ఎరువులు, విత్తనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవోలు సురేష్‌గౌడ్ ఉన్నారు.

**కోడేరులో**

కోడేరు, మే 25: మండల కేంద్రంతో పాటు మండలంలోని ముత్తిరెడ్డిపల్లిలో ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయాధికారి ఆర్. శ్రీరాం, కొల్లాపూర్ సీఐ మహేశ్, కోడేరు ఎస్సై కురుమూర్తి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు మధుసూదన్‌రెడ్డి, నవ్యభారతి, పృధ్వీరాజ్ పాల్గొన్నారు.

**జాగ్రత్తలు తప్పనిసరి**

అచ్చంపేటరూరల్, మే 25: రైతులు విత్తనాల కొ నుగోలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి కృష్ణయ్య సూచించారు. శనివారం సింగారం ఉమ్మ డి గ్రామపం చాయతీ పరిధిలోని పెద్దతండా, ఎద్దుమిట్టతండా, సింగారం గ్రామా ల్లో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ వద్దే విత్తనాలు, పురుగుల మం దు, ఎరువులను కొనుగోలు చేయాలని దళారులను ఆశ్రయించొద్దన్నారు. రైతులు లూజు విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన దుకాణం నుంచి ఖచ్చితంగా రసీదు తీసుకోవాలని, విత్తనప్యాకెట్, బిల్లును పంట కాలం పూర్తయే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో రవితేజ, రైతులు పాల్గొన్నారు.

**రైతులకు అవగాహన సదస్సు**

తాడూరు, మే 25 : మండలంలోని సిర్సవాడలో శనివారం ఏఈవో శివ విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఏ షాపులో విత్తనాలు తీసుకున్నా తప్పనిసరిగ్గా బిల్లులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయొద్దని, వాటి ద్వారా పెద్ద ఎత్తున నష్టపోతారని, అలాంటి వారు ఎక్కడైనా విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన ఫర్టిలైజర్ షాపుల్లోని విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. జూన్ 15 తర్వాతనే విత్తనాలు వేసుకోవాలని సూచించారు.

**ఎమ్మార్పీకే విక్రయించాలి**

బిజినేపల్లి, మే 25: ఫర్టిలైజర్ దుకాణాదారులు విత్తనాలు, ఎరువులను ఎమ్మార్పీలకే విక్రయించాలని ఏవో నీతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నాలుగు ఫర్టిలైజర్ దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 2,200 ప్యాకెట్ల విత్తనాల ను విక్రయించొద్దని దుకాణా దారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ బిజినేపల్లిలోని గౌతమి సీడ్స్, ఎస్ఎల్ఎన్ఎస్ ఫర్టిలైజర్ దుకాణం, శ్రీసాయి ట్రే డర్స్, భాగ్యలక్ష్మి సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశామన్నారు. ప్రధానంగా సదానంద్, కడక్ అ నే పత్తి విత్తనాలు ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆమె వెంట ఎస్సై నాగశేఖర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

**నిబంధనలు పాటించాలి**

తిమ్మాజిపేట, మే 25 : విత్తనాలు,ఎరువుల దుకాణదారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని మం డల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ స్పష్టం చేశా రు. శనివారం రైతువేదికలో వివిధ గ్రామాలకు చెందిన డీలర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు**

లింగాల, మే 25: నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై జగన్‌మోహన్ విత్తన, ఎరువుల విక్రయదారును హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు,ఎరువులు విక్రయించాలన్నారు. దుకాణాల్లో ధరల పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. స్టాకు, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని ఆదేశించారు. కాలంచెల్లిన విత్తనాలు, అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ**

పెద్దకొత్తపల్లి, మే 25: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్‌దుకాణాలను శనివారం మండల వ్యవసాయాధికారి శ్రీరాం, ఎస్సై సతీశ్ తనిఖీ చేశారు. ఈ సందర్భం గా వారు దుకాణాల్లోని రికార్డులను పరిశీలించారు. రై తులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయి స్తే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించా రు. కార్యక్రమంలో ఏఈవోలు ముజీబ్, జానకిరాములు, శిరీష ఇతర అధికారులలు, తదితరులు ఉన్నారు.

**అందుబాటులో జీలుగ విత్తనాలు**

పెంట్లవెల్లి, మే 25 : మండల కేంద్రంలోని సొసైటీలో సబ్సిడీతో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి రమేశ్ శనివారం ప్రకటనలో తెలిపారు. మండలానికి 9 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వచ్చాయన్నారు. 30 కేజీల బస్తా ధర రూ.2,790 కాగా 60శాతం సబ్సిడీతో రూ.1,574కు అందజేయనున్నట్లు తెలిపారు. అవసరం ఉన్న రైతులు పట్టదారు పాసుబుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ బుక్, ఫోన్ నెంబర్‌తో సంబంధిత ఏఈవోలను సంప్రదించాలని పేర్కొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడికి కూలీలు తరలిరావాలి

చారకొండ, మే 25 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సమస్యలు పరిష్కారానికి ఈనెల 27న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్య ంలో తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి మండలంలో కూలీలు అధికసంఖ్యలో తరలిరావాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి శనివారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులతో పాటు పనిచేస్తున్న ప్రదేశంలో తాగునీ రు, మెడికల్‌కిట్, టెంట్లు, దూర ప్రాంతానికి వెళ్లడానికి వాహనసౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. కూలీల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు చేపడుతామన్నారు.

## వివాహిత ఆత్మహత్య

తిమ్మాజిపేట, మే 25 : మండలంలోని బావాజిపల్లికి చెందిన ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై న రేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు గ్రామానికి చెందిన చంద్రకళ (37 ) 16 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన శేఖర్‌ను ప్రేమ వివాహం చేసుకున్నది. వారికి ఓ కూతురు, కుమారుడు ఉ న్నారు. కాగా భార్యా భర్తల మధ్య చిన్న గొడవ జరగడంతో మనస్తాపానికి గురైన చంద్రకళ శుక్రవారం రాత్రిపురుగులమందు తాగింది. కుటుం బ సభ్యులు వెంటనే జడ్చర్ల ప్రభుత్వ దవాఖాన కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెం దింది. మృతురాలి బంధువు ఫిర్యాదు మేరకు కే సు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# వేసవి క్రీడాశిబిరాల పరిశీలన



విద్యార్థులతో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం

నాగర్‌కర్నూల్, మే 25: యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న క్రీడా శిబిరాలను శనివారం జిల్లా యువజన, క్రీడల అధికారి సీతా రాం సందర్శించారు. ఈ సందర్భంగా బిజినేపల్లిలోని కరాటే మాస్టర్ రవికుమార్, స్వా తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరా టే శిక్షణ కేంద్రం, జిల్లా పరి షత్ హైస్కూల్‌లో మల్లేశ్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న అథ్లెటిక్ సెంటర్లను పరిశీలించారు. అనతరం ఆయన మాట్లాడుతూ ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలోని పది గ్రామీణ ప్రాంతాల్లో ఈనెల 1నుంచి ప్రారంభమైన శిబిరాలు నెలాఖరు వరకు కొనసాగనున్నాయని తెలిపారు.

# శనైశ్చరుడికి ఉజ్జయిని పీఠాధిపతి పూజలు



శనేశ్వరస్వామికి పూజలు చేస్తున్న ఉజ్జయిని పీఠాధిపతి

బిజినేపల్లి, మే 25: మండలంలోని వడ్డెమాన్ గ్రామంలో గల శనేశ్వరస్వామికి శనివారం ఉజ్జయిన పీఠాధిపతి జగద్గురు సిద్ధలింగ రాజదేశి కేంద్ర శివాచార్య మహాస్వామి తిలతైలాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, విశ్వనాథశాస్త్రీ, శాంతాకుమార్, ఉమామహేశ్వర్, జయంత్, మల్లికార్జున్, విశ్వఆరాధ్య, ఆలయ చైర్మన్ గోపాల్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ యూనిఫాంలను సిద్ధం చేస్తున్న ఐకేపీ సిబ్బంది

## సిద్ధమవుతున్న స్కూల్ యూనిఫాంలు

కల్వకుర్తి రూరల్, మే 25 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసే స్కూల్ యూనిఫాంలు సిద్ధమవుతున్నాయి. పట్టణంలోని ధ్యాపగోపాల్‌రెడ్డి సమావేశ మందిరంలో ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో 38 పాఠశాలలో 2,615 మంది విద్యార్థులకు జూన్ 2కల్లా ఒకజత స్కూల్ యూనిఫాం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఐకేపీ అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 29న లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణోత్సవం

కల్వకుర్తి రూరల్, మే 25 : మండలంలోని కుర్మిద్దలో శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ఈనెల 29న మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తునట్లు ఆలయ ధర్మకర్త కృష్ణారెడ్డి శనివారం పేర్కొన్నారు. కల్యాణోత్సంలో భాగంగా 29న ఉదయం సుప్రభాతసేవ, గణపతిపూజ, అభిషేకం, 11గంటలకు కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నిఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బిజినేపల్లి, మే 25: మండలంలోని మమ్మాయిపల్లికి చెందిన యూసుఫ్ మృతి చెందగా సింగిల్‌విండో చైర్మన్ బాలరాజుగౌడ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హరిచరణ్‌రెడ్డి, రాములు, రాజు, శ్రీనివాసులు, గిరిజాశంకర్, జహంగీర్ ఉన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు



తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న అధికారులు

కోడేరు, మే 25: మండలంలోని మైలారం, టాకూర్‌తండాల్లో శనివారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మైలారం గ్రామంలో ఓవ్యక్తి నుంచి 5లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. టాకూర్‌తండాలో 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి తాసీల్దార్ విజయ్‌కుమార్ ఎదుట బైండోవర్ చేశారు. దాడుల్లో కొల్లాపూర్ ఎక్సైజ్ ఎస్సై హనుమంతు, సిబ్బంది చెన్నాగౌడ్, నార్యానాయక్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వెల్దండ, మే 25 : మండలంలోని చెర్కూర్‌లో గడిగ రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీఉపసర్పంచ్ నర్సింహ రూ.4వేలు, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్ క్వింటా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మైసయ్య, శ్రీను, వెంకటయ్య, జంగయ్య, పెంటయ్య, మల్లయ్య, జంగయ్య, రమేశ్ ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

చారకొండ, మే 25 : మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎంఈవో శంకర్‌నాయక్, డీపీఎం నర్సింహులు, ఏపీఎం బాలచందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య కార్యాలయంలో పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టేందుకు మహిళాసంఘాల సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 1,224 మంది విద్యార్థులకు రెండు జతలు డ్రస్సులను మహిళా సంఘాల ద్వారా కుట్టి అందజేస్తుందన్నారు. రెండు డస్సులకు కుట్టుటకు రూ.100 ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు విమల, మాధవితో పాటు మహిళా సంఘాల సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందిని పెంచాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, మే 25 : ప్రభుత్వ దవాఖానలో శానిటేషన్ సిబ్బందిని పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి అశోక్ అన్నారు. శనివారం సీపీఎం నాయకులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దవాఖాన మొత్తం దుర్వాసన వెదజల్లుతోందన్నారు. జిల్లా మారిన తర్వాత రోగుల సంఖ్య కూడా పెరిగిందని, వారికి సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో దవాఖాన బాగు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు, సత్యనారాయణ, సుల్తాన్ ఉన్నారు.

## క్షతగాత్రులకు ఆర్థికసాయం అందజేత

చారకొండ, మే 25 : మండలంలోని పడమటితండాకు చెందిన కొర్ర గోపాల్‌నాయక్, లాలు, అంజా, పెద్దఅంజా, లక్ష్మణ్, బాల్యనాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న చల్లా వంశీచంద్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి వారిని దవాఖానలో శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున రూ.30వేలు అందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

## బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

- వ్యక్తికి తీవ్రగాయాలు

నాగర్‌కర్నూల్, మే 25: జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో ఓ ద్విచక్ర వాహనదారుడు ఆర్టీసీ బస్సును ఢీకొని తీవ్రంగా గాయపడ్డ ఘటన శనివారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు బల్మూర్ మండలం తుమ్మన్‌పేటకు చెందిన మల్లేశ్ ద్విచక్రవాహనంపై నాగర్‌కర్నూల్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా కొల్లాపూర్ చౌరస్తాలో ఎదురుగా వస్తున్న అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఢీకొన్నాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కాగా, బైక్ నుజ్జునుజ్జయ్యింది. గమనించిన స్థానికులు చికిత్స కోసం జిల్లా దవాఖానకు తరలించారు.